**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.08.2018.**

# <u>కొట్లాట కేసులో నలుగురు నిందితులకు సంవత్సరం పాటు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.200/2017 సెక్షన్ 323, 324 రెడ్‌విత్ 34 ఐ.పి.సి**కేసులో నలుగురు నిందితులైన విజయవాడ జక్కంపూడికి చెందిన దేరంగుల ముత్తయ్య (54), దేరంగుల ఉపేంద్ర (28), దేరంగుల డేనియేల్ (21) మరియు దేరంగుల పుల్లమ్మ (46)లపై ది.27.8.18న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితులకు ఒకొక్కరికి సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.13.5.17న జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి చెందిన దేరంగుల వీరయ్య అనే వ్యక్తిని కుటుంబ కలహాలను పురస్కరించుకుని, బాధితుడి ఇంటికి వచ్చి అతన్ని కొట్టడం జరిగింది. జరిగిన సంఘటనపై బాధితుడు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితులను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసు దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితులపై నేరం రుజువుకావడంతో ఏపిపి కుమారి వై.సత్యవేణి గారి వాదనల మేరకు, ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు ది.27.08.2018న నలుగురు నిందితులకు ఒకొక్కరికి సంవత్సరం పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది.

---xx---